క్లుప్తంగా

మాలధారులకు అన్నదానం



అయ్యప్ప మాలధారులకు ఆహారం వడ్డిస్తున్న గురు స్వామి వెంకటేశ్వరరావు తదితరులు

పెదవేగి : అయ్యప్ప, భవానీ మాలధారులకు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి సౌజన్యంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారని గురుస్వామి చళ్లగొళ్ళ వెంకటేశ్వరరావు చెప్పారు. పెదవేగి మండలం రాట్నాలకుంట గ్రామంలోని కొఠారు అబ్బయ్య మెమోరియల్ శ్రీ షిర్డీ సాయి చారిటబుల్ ట్రస్ట్ భవనంలో మాలధారులకు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం వడ్డిస్తామని గురుస్వామి తెలిపారు. ఈనెల 16 నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమం 43 రోజులపాటు కొనసాగుతుందని ఈ అవకాశాన్ని భవానీ, అయ్యప్పస్వామి మాలాధారులకు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

అభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

పెదపాడు: అభయాంజనేయస్వామి ఆలయంలో ఆలయ కమిటీ అన్నదానం నిర్వహించడం మంచి పరిణామమని జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ తెలిపారు. పెదపాడు మండలంలోని అప్పనవీడు అభయాంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం పురస్కరించుకుని అప్పనవీడులోని అభయాంజనేయ స్వామి సన్నిధిలో నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ పాల్గొన్నారు. అభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన వితరణ చేసిన పద్మశ్రీ, ప్రసాదరావు దంపతులను ఆలయ అర్చకులు సత్కరించారు. ఏఎంసీ చైర్మన్ అప్పన కనక దుర్గాప్రసాద్, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి ఆళ్ల సతీష్ చౌదరి, ఎంపీటీసీ బుద్దే రామసీత, స్థానిక సర్పంచ్ చిన్నాల ఝాన్సీ, వట్రపు కోటి రెడ్డి, గుణుపూరు మహేష్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ఇంటింటా సర్వే



దెందులూరు యాదవుల వీధిలో ఇంటింటా సర్వేలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

దెందులూరు: స్థానిక యాదవుల వీధిలో ప్రజా సమస్యలపై వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు సర్వే నిర్వహించారు. వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ సభ్యులు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పోకల రాంబాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, విజయవాడ కనకదుర్గమ్మవారి ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, ఎంపీటీసీలు తోట విజయకుమారి, తాళ్ళూరి నాగరాజు, ఆనంద్, సొసైటీ చైర్మన్ కొలుసు గణపతిరావు, ఏఎంసీ డైరెక్టర్ పులిపాటి శ్యామలాదేవి, గృహసారథులు, వలంటీర్లు ఇంటింటా సర్వేలో పాల్గొన్నారు. యాదవుల వీధిలో స్థానికులు తెలిపిన సమస్యలను ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరికి తెలియజేస్తామని వారు తెలిపారు.

అర్హులందరికీ ఇంటి స్థలం



నారాయణపురంలో లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

ఉంగుటూరు: అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం అందించాలనేది ప్రభుత్వ సంకల్పమని ఆ దిశగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. మంగళవారం నారాయణపురంలో ఇంటి స్థలాల లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మరడ మంగరావు, ఎంపీపీ ఘంటా శ్రీలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు ఆరివెల్లి మహాలక్ష్మి, బండారు నాగరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు పైడి అరుణకుమార్, నాయకుడు బళ్ల త్రిమూర్తులు, తహసీల్దారు వెంకటరమణ, సొసైటీ అధ్యక్షుడు పాపారావు బాబ్జి, ఉప సర్పంచి అడపా శ్రీను, హౌసింగ్ ఏఈ సురేష్‌బాబు, నాయకులు పాల్గొన్నారు. కేటాయించిన స్థలాలను లబ్ధిదారులకు అధికారులు చూపించారు.

సౌత్ జోన్ అథ్లెటిక్స్‌లో విద్యార్థినుల ప్రతిభ

భీమడోలు: హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహిస్తున్న 34వ సౌత్ జోన్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీల్లో పోలసానిపల్లి అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల స్పోర్ట్స్ స్కూలు క్రీడాకారులు సత్తాను చాటారు. ఈనెల 15 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించిన పోటీల్లో ఏలూరు జిల్లాకు చెందిన పోలసానిపల్లి స్పోర్ట్స్ స్కూలు క్రీడాకారిణి వి.రంజిని మిడెరిలే పోటీల్లో ద్వితీయ స్థానాన్ని సాధించి చాంపియన్‌గా నిలిచింది. ఈమె 300 మీటర్ల పరుగు పందెం పోటీల్లో 42.88 సెకన్లలో లక్ష్యం చేరుకుని ఆరో స్థానంలో నిలిచింది. సీహెచ్ భార్గవీ 3వేల మీటర్ల రేస్ వాకింగ్ పోటీల్లో ఐదో స్థానాన్ని సాధించిందని శాప్ స్పోర్ట్స్ స్కూలు కోచ్ కె.కృష్ణకుమారి మంగళవారం తెలిపారు.

జగనన్న ఆరోగ్య సురక్ష.. పేదలకు రక్ష

- వైద్య శిబిరాలకు విశేష స్పందన
- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు



నిడమర్రు: జగనన్న ఆరోగ్య సురక్ష మందుల కిట్ అందిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు



ఉంగుటూరు: మహిళకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్న డాక్టరు మాధురి



గణపవరం: కొండేపాడు ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో జ్యోతిర్మయి, ప్రజాప్రతినిధులు

నిడమర్రు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిరుపేదల ఆరోగ్యానికి రక్ష అని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. మంగళవారం నిడమర్రు గాదిరాజు గోపాలకృష్ణంరాజు జెడ్పీ స్కూల్లో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే వాసుబాబు ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రతి పేదవానికి కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా 420 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. 120 మందికి ఈసీజీ, 200 మందికి రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరం వద్ద అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం ప్రదర్శన ఆకట్టుకుంది, ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కోడే కాశి, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు వెజ్జు వెంకటేశ్వరరావు, సర్పంచ్ పాట్నూరి ఉమామహేశ్వరరావు, మండల ఆర్‌బీకే చైర్మన్ పోలిశెట్టి రమేష్, ఆర్‌బీకే చైర్మన్ మండా పోలయ్య, మండల ఎంపీటీసీ చాంబర్ అధ్యక్షుడు దూసనపూడి సత్యనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు గుడిసే జాన్‌బాబు, పార్టీ నేతలు వగ్వాల రాధాకృష్ణ, మీసాల హరిబాబు, మీసాల విజయలక్ష్మి, అంబళ్ల శ్రీను, ఉప్పాటి రమేష్, రుద్ర సుబ్బారావు, తలమంటి వెంకటేష్, తాహసీల్దారు బి. సాయిరాజు, ఎంపీడీవో విజయకుమారి, కార్యదర్శి నరసింహస్వామి తదితరులున్నారు.

వైద్య శిబిరాలు పేదలకు ఎంతో ఉపయోగం

ఉంగుటూరు: జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి అన్నారు. మంగళవారం కైకరంలో జగన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు ఉషామాధురి, శంకర్, శ్రావణరెడ్డి, సుమలత వైద్య సేవలు అందించారు. ఈ వైద్యశిబిరంలో వైఎస్సార్ సీపీ పంచాయతీ రాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, ఆర్డీవో ఎస్‌కే కాజావల్లి, ఎంపీడీవో ప్రేమాన్విత, డీటీ బొడ్డేపల్లి ప్రసాదు, ఆర్‌ఐ సత్యనారాయణ, డీఎల్‌డీవో వెంకటరమణ, ఎంపీటీసీ పేద్ద అప్పన్న, నాయకుడు కొరిపల్లి శ్రీను పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి భరోసా ఆరోగ్య సురక్ష

గణపవరం: పేదల ఆరోగ్య రక్షణకే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ప్రభుత్వం నిర్వహిస్తోందని గణపవరం ఎంపీడీవో జ్యోతిర్మయి అన్నారు. మంగళవారం గణపవరం మండలం కొండేపాడులో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సర్పంచ్ సీతాళం వీరలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష శిబిరంలో నిపుణులైన వైద్యులు సేవలందిస్తారని, మందులు ఉచితంగా ఇస్తారని తెలిపారు. సర్పంచ్ వీరలక్ష్మి మాట్లాడుతూ పేదలకు ఈశిబిరాలు ఎంతో మేలు చేస్తాయన్నారు. తహసీల్దార్ పమ్మి లక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ఈవోపీఆర్డీ సత్యనారాయణ, కేశవరం సర్పంచ్ నాగేశ్వరరావు, ఎంపీటీసీ దిలీప్‌వర్మ, ఆరోగ్య సహాయకుడు నామాలరాజు, ఉప సర్పంచ్ శీతాలం పుల్లయ్యనాయుడు పాల్గొన్నారు. ఈ శిబిరంలో 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. 60 మందికి కంటి పరీక్షలు చేసి ఉచితంగా కంటి పరీక్షలు చేశారు. ఐసీడీఎస్ పౌష్టికాహార స్టాల్ ఏర్పాటు చేశారు.

ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలందించడమే లక్ష్యం



పెదపాడు: నాయుడుగూడెంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ



పెదవేగి: రామశింగవరం జగనన్న సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ తాతా రమ్య



దెందులూరు: మేధినరావుపాలెంలో మందుల కిట్లు అందజేస్తున్న జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, కామిరెడ్డి నాని

పెదపాడు: ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ తెలిపారు. పెదపాడు మండలంలోని నాయుడుగూడెం పంచాయతీ కార్యాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అప్పన కనకదుర్గా ప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి ఆళ్ల సతీష్‌చౌదరి, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అక్కినేని గోపి, స్థానిక సర్పంచ్ సిద్దాబత్తిన జోజమ్మ, ఎంపీటీసీ మారుమూడి కృపామణి, స్థానిక నాయకులు బత్తుల ఏసురాజు, గుణుపూరు మహేష్, కట్నేని తులసీరామ్, తహసీల్దార్ జీ విజయకుమార్‌రాజు, ఈఓఆర్డీ సాధనాల సూర్యకుమార్, ఏ సీడీపీఓ ఎం సునీల్ రాజశేఖర్, వైద్యులు డాక్టరు చక్రధర్ డాక్టరు పాల్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షేక్ ఫాతిమా మున్నీషా బేగమ్ పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యంపై సీఎం ప్రత్యేక శ్రద్ధ

పెదవేగి : ప్రజల ఆరోగ్యంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహించారని పెదవేగి ఎంపీపీ తాతా రమ్య అన్నారు. మంగళవారం మండలంలోని రామశింగవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి తాతా రమ్య ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన వివిధ స్టాల్స్‌ను ఆమె పరిశీలించి, శిబిరంలో మందుల కిట్లను రోగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ జీవీవీ సత్యనారాయణ, ఎంపీపీ తాతా రమ్య, ఎంఈఓ2 అరుణ్‌కుమార్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సీహెచ్ శాంతారత్నం, సచివాలయ కార్యదర్శి, డాక్టర్లు మాధవి, భాగ్యశ్రీ, ప్రత్యూష, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతోనే అభివృద్ధి

దెందులూరు: జగనన్న ఆరోగ్య సురక్షతోనే ప్రతి ఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్యం, అభివృద్ధి సాధ్యపడుతుందని జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని అన్నారు. మంగళవారం మేధినరావుపాలెం గ్రామ సచివాలయంలో సర్పంచ్ మనుబోలు దుర్గాకుమారి రాజు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మేడికొండ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ అంగడాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 498 మంది లబ్ధిదారులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, గృహసారథులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్ర సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- లక్ష్మీపురం, సీతారామనగరంలో గడపగడపకు మన ప్రభుత్వం



లక్ష్మీపురంలో సంక్షేమ లబ్ధిని మహిళకు వివరిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

భీమడోలు: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని, అర్హత గల ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా పథకాలు అందిస్తున్న ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. కోరుకొల్లు గ్రామ సచివాలయం పరిధిలోని లక్ష్మీపురం, సీతారామనగరం(కాళింగుపేట) గ్రామాల్లో మంగళవారం ఎమ్మెల్యే వాసుబాబు ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. నాలుగున్నర ఏళ్లుగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు ప్రతి ఇంటికీ అందిన లబ్ధిని వివరిస్తూ వారికి లబ్ధి పత్రాలు అందించారు. స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలిచ్చారు. అర్హతే ప్రామాణికంగా కుల, మత, వర్గ, రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్ సీపీని ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండు శ్రీనివాసరావు, ఎంపీటీసీ తోటకూర రామలింగరాజు, ఎంపీపీ కనమాల రామయ్య, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలి మజూనియర్, మండల పార్టీ కన్వీనర్ రావిపాటి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, జిల్లా కార్యనిర్వాహక సభ్యుడు తుమ్మగుంట రంగ, గుండుగొలను ఉప సర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు, పెద్దలు అర్ధవరం కృష్ణంరాజు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యం



కురెళ్లగూడెంలో వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న ఏలూరు ఆర్డీవో ఎన్ఎస్‌కే ఖాజావలి

భీమడోలు: కురెళ్లగూడెం సచివాలయం వద్ద మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి 333 మంది హాజరై వైద్యసేవలు పొందారు. ఈ శిబిరాన్ని ఏలూరు ఆర్డీవో ఎన్ఎస్‌కే ఖాజావలి ప్రారంభించారు. తొలుత కురెళ్లగూడెం సర్పంచ్ గుడివాడ నాగగౌతమి సీతారామాంజనేయులు అధ్యక్షత నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఆర్డీవో ఎన్ఎస్‌కే ఖాజావలి హాజరయ్యారు. పిల్లల వైద్య నిపుణులు గొల్ల సాయికుమార్, గైనిక్ కె.సాహితి, వైద్యులు కల్యాణీ, వై.అపర్ణ రోగులకు వైద్య పరీక్షలు చేశారు. కంటి వైద్య నిపుణులు ఎం.ఇందిరాప్రియదర్శిని కంటి పరీక్షలు చేసి ఉచితంగా కళ్లజోళ్లను అందించారు. ఆర్‌బీకే చైర్మన్ అల్లూరి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ పాలకుర్తి పద్మ, వైసీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు నీలపాల గంగాధరరావు, సభ్యులు నీరుకొండ గోపాలరావు, ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి, తహసీల్దార్ ఎం.ఇందిరా గాంధీ, గ్రామకార్యదర్శి గౌతమి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

శివారు ప్రాంత పొలాలకు సాగునీరు



ఇరిగేషన్ ఈఈతో మాట్లాడుతున్న గూడపాటి పవన్‌కుమార్ తదితరులు

దెందులూరు: గోదావరి కాల్వ శివారు గ్రామాల్లో రైతులు ఇబ్బంది పడకుండా సాగు నీరందిస్తుంటే టీడీపీ నాయకులు, ఎల్లో మీడియా దుష్ప్రచారం చేయడం తగదని వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి జానంపేట, వైఎస్సార్ సీపీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు గూడపాటి పవన్‌కుమార్, దెందులూరు జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, జిల్లా కార్యదర్శి కట్టా ఏసుబాబు, దెందులూరు సొసైటీ చైర్మన్ కొలుసు గణపతిరావు అన్నారు. మంగళవారం దెందులూరులో వారు మాట్లాడుతూ కొల్లేరుకు నీరు వెళుతోందని అవాస్తవాలు ప్రచారం చేయడం సరికాదన్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి కృషితో కొప్పులవారిగూడెం వద్ద ఎస్కేప్ ద్వారా సీతంపేట కాల్వ నుంచి గోదావరి కాల్వ శివారు భూములకు అధికారులు సాగునీరు సరఫరా చేస్తున్నారని అన్నారు. గుండుగొలను వంతెన నిర్మాణ పనుల కారణంగా కాలువకు అడ్డుకట్ట వేసిన సంగతి తెలియకుండా అవాస్తవాలు ప్రచారం చేయడం తగదని అన్నారు. అనంతరం ఈఈ దక్షిణామూర్తిని కలిసి సాగునీటి సరఫరాపై చర్చించారు.

నేడు దెందులూరులో వైద్యశిబిరం

దెందులూరు: దెందులూరులో బుధవారం వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, ఎంపీటీసీలు తోట విజయకుమారి, నాగరాజు, ఆనంద్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ అధ్యక్షుడు పోకల రాంబాబు తెలిపారు.

అన్నపూర్ణాదేవి అలంకరణలో దుర్గమ్మ

- వైభవంగా దసరా ఉత్సవాలు
- ఆలయాల్లో కుంకుమ పూజలు, అభిషేకాలు



ఉంగుటూరు: శివాలయంలో దంపతులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఉత్సవ కమిటీ చైర్మన్ పత్తిపాటి దుర్గం



భీమడోలు: గుండుగొలనులో ధనలక్ష్మీ దేవి అలంకరణ



దెందులూరు: అన్నపూర్ణాదేవి అలంకరణలో కనకదుర్గమ్మ

గణపవరం: దసరా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. పలు గ్రామాల్లో అమ్మవారిని ప్రత్యేక రూపాల్లో అలంకరించి భక్తులు పూజలు చేశారు. అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి పూజలు నిర్వహిస్తున్నారు. గణపవరం కంచి కామాక్షి కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద దసరా ఉత్సవాల ప్రారంభం సందర్భంగా మంగళవారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. చినరామచంద్రపురం కనకదుర్గ ఆలయంవద్ద దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. సరిపల్లె దుర్గమ్మవారి ఆలయం వద్ద, పిప్పర కనకదుర్గ ఆలయం వద్ద దసరా ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. గణపవరం బస్టాండు వద్ద సలాదివారి వీధిలో కనకదుర్గవారిని ప్రతిష్ఠించి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

విశేషాలంకరణలో అమ్మవారు

భీమడోలు: మండలంలోని భీమడోలు, గుండుగొలను, కురెళ్లగూడెం, పూళ్ల, ఎంఎంపురం, నరేడ్లగూడెం తదితర గ్రామాల్లోని ఆలయాల్లో అమ్మవార్లు మూడో రోజైన మంగళవారం విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు.గుండుగొలనులో పురాతన దేవాలయం భ్రమరాంబ మల్లేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారు ధన లక్ష్మీదేవిగా అలంకరణలో దర్శనిచ్చారు. భక్తులు సమకూర్చిన కరెన్సీ నోట్లతో అమ్మవారిని విశేషంగా అలంకరించారు. పూళ్ల, ఎంఎంపురం గ్రామాల ఇలవేల్పు భవానమ్మ తల్లి అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

వైభవంగా శరన్నవరాత్రులు

నిడమర్రు: దుర్గాదేవి ఆలయాల్లో, అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించిన పందిళ్లలో మంగళవారం సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. మందలపర్రు ఉమా నీలకంఠేశ్వరస్వామి పంచాయతన క్షేత్రం వద్ద ఉమా దేవి అన్నపూర్ణ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

అన్నపూర్ణాదేవిగా చల్లాలమ్మవారు

ఉంగుటూరు: గ్రామంలోని ఆలయంలో మంగళవారం చల్లాలమ్మ వారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ట్రస్టు బోర్డు చైర్మన్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో భక్తులు పూజలు నిర్వహించారు. స్థానిక భీమేశ్వరస్వామి ఆలయంలో ఉత్సవ కమిటీ చైర్మన్ పత్తిపాటి దుర్గం దంపతులు పీటలు మీదకూర్చుని పూజలు చేస్తున్న దంపతులకు నూతన వస్త్రాలను అందజేశారు. కైకరం, నారాయణపురం, చేబ్రోలులో అమ్మవారికి పూజలు చేస్తున్నారు.



పెదపాడు: వట్లూరులో సౌభాగ్యలక్ష్మి ఆలయంలో జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీని సత్కరిస్తున్న కమిటీ సభ్యులు

అన్నపూర్ణాదేవిగా అంబికాదేవి

పెదపాడు : మండలంలోని వట్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని అంబికాదేవి ఆలయంలో అమ్మవారికి అన్నపూర్ణాదేవిగా మంగళవారం అలంకరించారు. ఉత్సవ మూర్తికి అభిషేకం, కుంకుమ పూజ నిర్వహించారు. నిర్వాహకులు అంబికా ప్రసాద్, అంబికా కృష్ణ పర్యవేక్షించారు. మండలంలోని వట్లూరులో సౌభాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో వట్లూరులోని సౌభాగ్యలక్ష్మి అమ్మవారికి జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ కుంకుమార్చనలు చేసారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు చైర్మన్ పద్మశ్రీని అమ్మవారి చిత్రపటాన్ని అందించారు.

గోపన్నపాలెంలో..

దెందులూరు: దసరా మహోత్సవాల్లో భాగంగా మంగళవారం గోపన్నపాలెం కనకదుర్గమ్మవారి ఆలయంలో అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. కమిటీ సభ్యులు కొండేటి హనుమంతు, చినవెంకన్న, రాములు, అచ్చారావు, జోజిబాబు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్, ఎంపీటీసీ ఏనుగు అంజలి ప్రసాద్, సువ్వా ప్రభుదాసు పూజలు నిర్వహించారు.

అన్నపూర్ణదేవి అలంకరణలో రాట్నాలమ్మ

పెదవేగి : దసర శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాట్నాలమ్మ దేవస్థానంలో రోజుకో అవతారంలో అమ్మవారిని సిబ్బంది ముస్తాబు చేస్తున్నారు. రాట్నాలకుంటలోని రాట్నాలమ్మ దేవస్థానంలో మంగళవారం అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరించారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.